www.stuap.org

# సందేహాలు - సమాధానాలు

నిర్వహణ : శ్రీ సి. రమేష్, e.mail : ramesh1762@gmail.com

**శ్రీ కె. హరికిరణ్, గుడ్లవల్లేరు, కృష్ణాజిల్లా**

సందే : **నేను మే 2008లో ఆర్.డి.ఒ.గారి ఆదేశాల మేరకు 'ఫోటో ఓటరు లిస్టు' రివిజన్ డ్యూటీ చేసి, వేసవి సెలవులు వాడుకోవడం నుండి నివారింపబడ్డాను. నాకు అదనపు 'ఎరన్డ్ లీవ్' మంజూరవుతాయా? జి.ఒ. నెంబరు తెలపండి.**

సమా : జి.ఒ.ఎం.ఎస్. నెం. 151 విద్య (సర్వీసులు-VI) డిపార్టుమెంటు, తేది 14-11-2000 మరియు జి.ఒ.ఎం.ఎస్.నెం. 174 విద్య తేది 19-12-2000 ప్రకారం, ఉపాధ్యాయులు ఓటరు లిస్టు తయారీ మొదలగు విధులను వేసవి సెలవులలో నిర్వహిస్తే అందుకు బదులుగా విధి నిర్వహించిన రోజులకు నైష్పత్తికంగా అదనపు ఎరన్డ్ లీవులు వారి సెలవు ఖాతాలో జమ అవుతాయి. ఉదా : 10 రోజులు పనిచేస్తే 6 అదనపు ఇ.ఎల్. జమ అవుతాయి. (ఈ జి.ఒ.లు ఎస్.టి.యు. డైరీ-2002 అనుబంధం పేజి 89లో ప్రచురితమైనాయి. లెక్కింపు సూత్రం కోసం డిశంబరు 2008 నెల వాణి 32వ పేజి వ్యాసం చూడగలరు.)

**శ్రీ పి. త్రిమూర్తి రాజు; సిద్ధాంతం, ప.గో. జిల్లా**

సందే : **గ్రేడు-I భాషా పండితులు 50 సం॥ వయస్సు దాటినవారికి 16 సం॥ స్కేలు కోసం డిపార్టుమెంటల్ పరీక్షల నుండి మినహాయింపు వున్నదా?**

సమా : ఉన్నది. ఈమధ్య డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ హైదరాబాద్ వారు ఈ మినహాయింపు కేవలం ప్రమోషన్‌కు మాత్రమే వర్తించునని, 16/24 సం॥ల సర్వీసు స్కేలు పొందటానికి కాదని అభ్యంతరం తెలిపారు. దీనిపై ఎస్.టి.యు. ప్రాతినిధ్యం చేసింది. గత సమ్మె సందర్భంగా ఒప్పందం కుదిరింది. ఉత్తర్వులు రావాల్సి వుంది.

**శ్రీ ఎం. శర్మ, కర్నూలు**

సందే : **(అ) ఉపాధ్యాయులపై కక్ష సాధించే చర్యలలో భాగంగా హెచ్.ఎం./ఎం.ఇ.ఒ.లు ఉపాధ్యాయుల ఎస్.ఆర్.లలో 'Bad Conduct' అని వ్రాయడానికి వున్నదా?**

సమా : లేదు. ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనే అధికారం కేవలం డి.ఇ.ఒ.గారికే వుంది. క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఉద్యోగిపై విధించే శిక్షలలో 'Bad Conduct' అనేది ఎక్కడాలేదు.

**(ఆ) ఉపాధ్యాయులు పైచదువులు (లేదా) ఐ.టి. పరీక్షల నిమిత్తంకై నిబంధనల ప్రకారం ఎటువంటి సెలవులు ఖాతాలో నిలువలో లేకపోతే ఎటువంటి లీవ్ పెట్టుకోవాలి? జీతనష్టం సెలవులపై వెళితే భవిష్యత్తులో ఎటువంటి నష్టాలు వుంటాయి. ఉదా : ప్రమోషన్ వగైరా.**

సమా : EOL |Extra Ordinary Leave| అనగా జీతనష్టంపై సెలవు పెట్టుకోవాలి. ఈ సెలవు వాడుకొనడం వలన సెలవు పెట్టినన్ని రోజులు ఇంక్రిమెంటు, 8/16 స్కేళ్ళు తీసికొనే తేదీలు వాయిదా పడతాయి. 'సీనియారిటీ'కి ఎట్టి ఇబ్బందులు వుండవు. అదే విధంగా 36 నెలల వరకు ఇటువంటి సెలవు పెన్షన్ కోసం లెక్కించబడుతుంది.

**శ్రీమతి కె. లక్ష్మి, కోడుమూరు**

సందే : **నేను జనవరి 2002లో ఎస్.జి.టి.గా విధుల్లో చేరాను. ప్రస్తుతం APPSC వారు నిర్వహించే జె.ఎల్. ఐ.టి. పరీక్షకు దరఖాస్తు చేశాను. ఒకవేళ ఎంపికై, విధుల్లో చేరితే నాకు కొత్త పెన్షన్ నిబంధనలు వర్తిస్తాయా, పాత పెన్షన్ నిబంధనలా?**

సమా : ప్రభుత్వ మెమో నెం. 21944/379/A2 Pen.1/2005 ఆర్థిక శాఖ తేది 26-9-2005 ప్రకారం మీకు పాత పెన్షన్ నిబంధనలు వర్తిస్తాయి.

సందే : **సరెండరు లీవ్ ఎన్క్యాష్‌మెంటు చేసుకొనేటప్పుడు సి.సి.ఎ. మరియు ఐ.ఆర్. లెక్కించుకోవచ్చునా?**

సమా : సి.సి.ఎ. లెక్కించుకోవచ్చును. [Govt. Cir.Memo. 64861, Dt. 14-7-1972]. అయితే ఐ.ఆర్. లెక్కించుకోవడానికి లేదు (జి.ఒ. ఎం.ఎస్.నెం. 303, తేది 15-10-2008లోని పేరా 2(O). **గమనిక:** గతంలో పొరపాటున 'లెక్కించుకోవచ్చునని' అచ్చయింది.

సందే : **అన్‌ట్రైన్డ్ ఎస్.టి. ఉపాధ్యాయులు రెండు సం॥ల సర్వీసు పూర్తి కాగానే పే స్కేలులో మినిమమ్ ఇచ్చారు. ఆ కాలానికి డి.ఎ. మరియు హెచ్.ఆర్.ఎ. కూడా తీసుకొన్నాం. ఇప్పుడు 'పే' మాత్రమే తీసికోవాలని డి.ఎ., హెచ్.ఆర్.ఎ. లెక్కించుకోవాలని ఆడిట్ అధికారులు 'రికవరీ పెట్టాలంటు'న్నారు. ఇది సరియేనా?**

సమా : కాదు. పాఠశాల విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు RC.No. 628/VE-2/2003, Dt. 27-6-2003లో ఇలా వుంది.

"After completion of 2 years they should get minimum of the scale of the post in which they were appointed till they acquire training qualifications"

దాని అర్థం శిక్షితులయ్యేవరకు స్కేలు మినిమం ఇవ్వాలని ఆ తరువాతనే ఇంక్రిమెంట్లు ఇవ్వాలని వారి ఉద్దేశం. పై ఉత్తర్వులో 'Minimum Pay as consolidated Pay' అన్న మాట ఎక్కడా లేదు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో కనిష్ట వేతనం తీసుకొనేచోట్ల కూడా డి.ఎ. మరియు హెచ్.ఆర్.ఎ. లెక్కించుకొంటున్నారు. అందుచేత రికవరీ కట్టమనడం తప్పు.

**శ్రీ అతావుర్ రహ్మాన్, కర్నూలు**

సందే : **10-4-2002 నాడు అప్రెంటిస్ ఎస్.జి.టి.గా నియమింపబడిన ఉపాధ్యాయురాలు ఇటీవల జి.ఒ. 2, విద్య తేది 5-1-2009 ప్రకారం నోషనల్ ఇంక్రిమెంట్లు లెక్కించుకోవాలి. నోషనల్ ఇంక్రిమెంట్లు అంటే ఏమిటి?**

సమా : ఈ ఉపాధ్యాయురాలి వేతన స్థిరీకరణ ఇలా వుంటుంది :

10-4-2002 - రూ. 3750/-
1-4-2003 - రూ. 3850/-
1-7-2003 - రూ. 5750/-
1-4-2004 - రూ. 5895/-

అదే విధంగా ముందుకు కొనసాగుతుంది. నోషనల్ అంటే వేతన స్థిరీకరణ చేసికోవాలి కాని ఆర్థిక లాభం 1-4-2009 నుండి మంజూరవుతుంది.

సందే : **వికలాంగులకు, ఎస్.సి./ఎస్.టి. వారికి డిపార్టుమెంటల్ పరీక్షల ఉత్తీర్ణత నుండి మినహాయింపు వున్నదా?**

సమా : అటువంటి మినహాయింపు ఏదీ లేదు.

www.stuap.org